# పదచదరంగం

***సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ డిశంబరు 15, 2007.*** **కూర్పు : సుశీ్ర.**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | ○ | 5 | 6 | 7 |
| 8 | | | | 9 | ○ | 10 | |
| ○ | ○ | 11 | | | ○ | ○ | ○ |
| 12 | 13 | | ○ | ○ | 14 | 15 | 16 |
| 17 | | ○ | 18 | 19 | | | |
| 20 | | 21 | ○ | | ○ | 22 | |
| 23 | | | 24 | | 25 | ○ | ○ |
| 26 | | | | ○ | 27 | | |

**ఆధారములు**

**అడ్డం:** 1. కృష్ణుని బాల్య స్నేహితుడు 'కుచేలుడు' అసలు పేరు. (4)

5. తెలుసా? (3)

8. నైట్రిక్ ఏసిడ్ తెలుగులో, 'ము' తో ముగుస్తుంది. (5)

10. నుయ్యి. (2)

11. నవరత్నములలో ఒకటి. కచక పదము. (3)

12. "ఈ పని ఎవరు చేసారు?" అంటే మేమే, మేమే అనుకునే బదులు '---' అంటే బాగుంటుంది కదా! (3)

14. చెప్పులోని రాయి, చెవిలోని '---' అన్నాడు వేమన. (3)

17. 'మధువు'కు మధ్య, 'గడప'కి ముందు. (2)

18. ఈ భీమకవి 'శత కంఠ రామాయణము' రచన చేసారు. (5)

20. రాజాదులయానములో 'థ', 'ధ' అయ్యింది.(3)

22. 'సనిదప'లో ఆద్యము మరియు చివర. (2)

23. ఒకప్పుడు ఆంధ్ర ప్రభుత్వం సరఫరా చేసిన 'సారా'ని ఇలా అనేవారు. (6)

26. జ్యోతిష్కుడు, కరణము. 'ణ'కి గుడివచ్చింది. అక్షరములు తారుమారు. (4)

27. అమ్ము. (3)

**నిలువు:** 1. 'మ' మాయమైన 'సుమన'. (2)

2. భూమి, "జయ జయ జయ ప్రియభారత జనయిత్రి పుణ్య--" అన్నారు దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు. (2)

3. "ఎవరీపని చేసినది? మీరేనా?" అంటే వారు కాదని యిలా సెలవిచ్చారు. తలక్రిందులుగా! (4)

4. 'డ' కు కొమ్ము, 'మ' క్రింద 'ల' వత్తు, 'త' క్రింద 'య' వత్తు. (3)

6. పంక్తి, సమూహము. ఆంగ్లములోనైతే పానశాల. తలక్రిందులుగా. (2)

7. కాషాయవస్త్రం. (2)

9. 'ద' పోయిన సంతోషము అనే అర్థమునిచ్చే కచకపదము. (2)

12. 'కన్యాశుల్కం'లోని ఓ స్త్రీ పాత్ర. (5)

13. విష్ణువు. (5)

14. 'జో అచ్యుతానంద జోజో ముకుందా!'. ఏమిటిది? (2)

15. గుఱ్ఱము నెక్కిపోవడాన్ని గుఱ్ఱపు --- అని, ఏనుగు ఎక్కితే ఏనుగు --- అని అంటాము కదా! తలక్రిందులుగా. (3)

16. కొ్రత్త పెళ్ళికూతుర్ని కుడికాలు ముందుపెట్టి ఇది దాటమంటారు. (3)

19. మంచు. తలక్రిందులుగా. (3)

21. గురువు, లఘువు, లఘువులతో ఏర్పడేది 'భ' ---. క్రింది నుండి పైకి. (3)

24. పిల్లలు చెబితే నిజమౌతుందని 'బాల-- బ్రహ్మ--' అంటారు మనవాళ్ళు. వత్తు పోయింది. (2)

25. 'గృహిణి' చివర, 'బాల' మొదలు. (2)

***తప్పులు లేకుండా, నిర్ణీత గడువులోపల ముందుగా అందుకున్న సమాధానమునకు బహుమతి ఇవ్వబడును.***